U3S2A

## కమ్యూనికేషన్ కార్యకలాపాలు మరియు IPC కోసం కమ్యూనికేషన్ మెటీరియల్‌లను ఎలా ఉపయోగించాలి మరియు క్లయింట్‌లతో సంభాషణ

ఈ శిక్షణ ముగిసిన తర్వాత మీరు

- కమ్యూనికేషన్ కార్యకాలాపాల కోసం ప్రణాళిక తయారుచేయగలరు
- లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా కమ్యూనికేషన్ ప్యాకేజీని ఉపయోగించడంలో నైపుణ్యాలను మెరుగుపరచుకుంటారు.

కమ్యూనికేషన్  మెటీరియల్ ను ఎలా ఉపయోగించాలో చూద్దాం:

డైలాగ్ కార్డులు:

- ఒక చిన్న గ్రూపు చూడగలిగే విధంగా డైలాగ్  కార్డులను పట్టుకోండి  లేదా గ్రూపులోని సభ్యులకు కార్డులను సర్క్యులేట్ చేయండి.
- చిత్రాలను మాత్రమే సూచించండి. టెక్స్ట ని కాదు.
- సమూహచర్చల కోసం ప్రేక్షకులకు ఎదురుగా  ఉండాలి.
- డైలాగ్ కార్డులను మొత్తం గ్రూపు ఒకేసారి చూడలేకపోతే వాటిని పట్టుకుని  గదిచుట్టూ తిరగండి.
- గ్రూపు సభ్యులను చర్చలో పాల్గొనే విధంగా ప్రయత్నించాలి.
- ప్రేక్షకుల అవగాహనను పరీక్షించడానికి ప్రశ్నలను అడగాలి.
- డైలాగ్ కార్డులో టెక్స్ట ని గైడ్‌గా ఉపయోగించుకోవాలి.
- మీరు కార్డులోని టెక్స్ట పై  ఆధారపడకుండా ఉండేలా ముందుగానే విషయపరిచయం చేసుకోవడం మంచిది.
- 1-13 సంఖ్య డైలాగ్ కార్డులు సాధారణ సందేశాలతో ఉండి లబ్ధిదారులందరికీ వర్తిస్తాయి.
- డైలాగ్ కార్డు 14 - 6-59 నెలల వయస్సు పిల్లలకు వర్తిస్తాయి
- డైలాగ్ కార్డు 15 - 5-9 సంవత్సరాల వయస్సు పిల్లలకు వర్తిస్తాయి
- డైలాగ్ కార్డు 16 - 10-19 సంవత్సరాల వయస్సు కౌమారులకి వర్తిస్తాయి
- డైలాగ్ కార్డు 17 - పునరుత్పత్తి వయస్సులో ఉన్న మహిళలకు వర్తిస్తాయి
- డైలాగ్ కార్డు 18 - గర్భిణీ స్త్రీలకు వర్తిస్తాయి
- డైలాగ్ కార్డు 19 - పాలిచ్చే తల్లులకు వర్తిస్తాయి

ఈ డైలాగ్ కార్డులను కౌమారబాలికలకు, గర్భిణీలకు, పాలిచ్చే మహిళలకు, పునరుత్పత్తి వయస్సుగల మహిళలకు, భర్తలకు, తండ్రులకు మరియు అత్తలకు ఉద్దేశించబడింది.

బుక్ లెట్:

కౌమారులకు కార్యకర్తల ద్వారా ఇచ్చే సమాచారాన్ని బలోపేతం చేయడానికి 4 తరహాల బుక్ లెట్ లు: రూపొందించబడ్డాయి. సరిగ్గా ఉపయోగించినట్లయితే, మీరు వారికి ఇచ్చే సందేశాలను బలపరుస్తాయి.

బుక్ లెట్ లను ఉపయోగించడానికి సూచనలు:

- ఈ మెటీరియల్ ని ప్రధానంగా adolescent friendly health clinic counsellors ఉపయోగించవచ్చు
- కౌమారులతో కలిసి బుక్లెట్ లోని ప్రతి పేజీని పరిశీలించండి.
- బుక్ లెట్ ఒక సమస్య లేదా అభ్యాసం చూపించడానికి, చెప్పడానికి మరియు కౌమారులకు వుండే ఏవైనా ప్రశ్నలను నివృత్తి చేయడానికి అవకాశం ఇస్తుంది
- బుక్ లెట్ లో ఉండే చిత్రాలు చూపించడం ద్వారా సులభంగా గుర్తుంచుకోవడానికి ఇది కౌమారులకు సహాయం చేస్తుంది. కౌమారుల ప్రతిచర్యలను అంచనా వేయండి.
- ఆమె/అతను అయోమయంగా లేదా ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తే, వారి చింతలను చర్చించండి లేదా ప్రశ్నలు అడగండి.
- చర్చలు మీకు మరియు కౌమారులకు మధ్య మంచి సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి మరియు నమ్మకాన్ని పెంపొందించడానికి సహాయపడతాయి.
- బుక్లెట్ యొక్క లక్ష్య ప్రేక్షకులు కౌమారులు మరియు వారి తల్లిదండ్రులు

ప్లేయింగ్ కార్డులు

ప్లేయింగ్ కార్డ్ ల బాక్స్ పై ఇవ్వబడిన సూచనలను జాగ్రత్తగా చదివండి. ఆపై సెషన్ను నిర్వహించండి.

- అక్షరాస్యత మరియు పాక్షిక అక్షరాస్యత కలిగిన విభిన్న ప్రేక్షకులతో ప్లేయింగ్ కార్డ్లను ఉపయోగించవచ్చు.
- అన్ని ప్లేయింగ్ కార్డ్ లను కలగలిపిన తరువాత ప్రేక్షకులకు పంపిణీ చేయండి.
- పాల్గొనే వారందరికీ సమాన సంఖ్యలో కార్డ్లు ఉండాలి.

- తర్వాత, బాక్స్‌లో అందించిన సూచనల ప్రకారం సెషన్‌ను నిర్వహించండి.
- ప్లేయింగ్ కార్డ్ లు సంఘం సభ్యులు, కౌమారులు మరియు పాఠశాల పిల్లలకు ఉపయోగించవచ్చు.

## కరపత్రం

- ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించే అక్షరాస్యులు అయిన సంఘం సభ్యులకు కరపత్రాన్ని పంపిణీ చేయవచ్చు.
- కరపత్రాలు అక్షరాస్యులకు సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ (IEC) మెటీరియల్‌గా సమర్థవంతంగా ఉపయోగించబడుతుంది
- ఈ కరపత్రాలలో రక్తహీనతకు కారణాలు, సంకేతాలు, లక్షణాలు, దాని నివారణ మరియు నియంత్రణ, చేయవలసినవి మరియు చేయకూడని వాటి గురించి ఉంటుంది.
- PMSMA డే, antenatal డే మరియు ఇమ్యునైజేషన్ డేకి వచ్చిన వారికి మరియు గృహ సందర్శనల సమయంలో ఈ కరపత్రాన్ని పంచాలి

## లీఫ్ లెట్

- ఈ లీఫ్ లెట్ స్వయంగా చదువగలిగే వారికి పంపిణీ చేయవచ్చు.
- ఆహారం, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవడం గురించి ప్రతి లక్ష్య ప్రేక్షకులకు వివరణాత్మక చిట్కాలను కరపత్రం అందిస్తుంది.
- సమావేశాలు, పండుగలు మరియు ఈవెంట్‌ల సమయంలో దీన్ని పంపిణీ చేయవచ్చు.
- ఇంటి సందర్శనల సమయంలో కూడా ఇది ఇవ్వబడుతుంది.

## పోస్టర్లు

రెండు రకాల పోస్టర్లు ఉన్నాయి:

- ఒకరకం - ప్రవర్తనను తెలియజేయడానికి మరియు ప్రేరేపించడానికి
- రెండవ రకం - అవగాహన కోసం అంటే చేయవలసినవి మరియు చేయకూడనివి

లక్ష్య ప్రేక్షకులతో చర్చను ప్రారంభించడానికి మీరు పోస్టర్‌లను కూడా ఉపయోగించవచ్చు.

కారిడార్లలో, ఆసుపత్రి వెలుపల, మరియు ప్రసూతి వార్డ్ లలో, మెడికల్ స్టోర్లలో మొదలగు ప్రదేశాలలో పోస్టర్‌లను ప్రదర్శించండి.

లక్ష్య ప్రేక్షకులు ఏమి చూసారు, ఏమి అర్థం అయినది కనుక్కోండి.

సరైనది అయితే, వారి అవగాహనను ప్రోత్సహించండి . తప్పు అయితే , మర్యాదగా ఓపికగా వారి అవగాహనను మెరుగుపరచండి.

<u>టెలివిజన్ వాణిజ్య ప్రకటనలు మరియు రేడియో స్పాట్ లు</u>

- విభిన్న లక్ష్య ప్రేక్షకుల కోసం టెలివిజన్ వాణిజ్య ప్రకటనలు మరియు రేడియో స్పాట్లు అభివృద్ధి చేయబడ్డాయి.
- అన్ని TVCలు మరియు రేడియో స్పాట్ లను నిర్దిష్ట లక్ష్య ప్రేక్షకులకు ఆరోగ్య సిబ్బంది వారి స్మార్ట్ ఫోన్ లలో చూపవచ్చు.
- అన్ని రకాల ప్రేక్షకులకు ఇది ఉపయోగించవచ్చు.
- ఒక విషయంపై చర్చను ప్రారంభించడానికి లేదా పాల్గొనే వారి ప్రశ్నలను పరిష్కరించడానికి ఇవి చాలా ప్రభావవంతంగా ఉపయోగపడతాయి

విభాగం యొక్క ముగింపును చూసినట్లయితే :

- ఒకే అంశంపై దృష్టి కేంద్రీకరించడంలో కమ్యూనికేషన్ మెటీరియల్ లు సహాయపడతాయి.
- సంభాషణ క్లుప్తంగా మరియు లక్ష్యంతో ఉంటుంది.
- అభ్యాసంతో కమ్యూనికేషన్ మెటీరియల్ ఉపయోగం మెరుగుపడుతుంది.

ధన్యవాదములు